# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 | సంచిక : 288 | గురువారం 23 మే 2024 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri




# రుణమాఫీపై తర్జనభర్జన

- పార్లమెంట్ ఎన్నికల కారణంగా దాదాపు నెల రోజుల పాటు పాలన స్థంభించింది
- రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని రేవంత్‌రెడ్డి ఎన్నిల సమయంలో హామీ ఇచ్చారు.
- బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కేసీఆర్ ప్రభుత్వం రూ. లక్ష రుణమాఫీ చేయలేకపోయింది.
- ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జీతభత్యాలు తప్ప ఖజానా నుంచి ఎలాంటి చెల్లింపులు చేయడం లేదు.
- ప్రభుత్వ ఖజానాలో రూ. 30 వేల కోట్ల మిగులు ఉంటుందని అధికార వర్గాలు వెల్లడి

హైదరాబాద్

దాదాపు నెల రోజులపాటు లోక్‌సభ ఎన్నికల ప్రచారంతో రాష్ట్రంలో పాలన దాదాపుగా నిలిచిపోయింది. సీఎం రేవంత్‌రెడ్డి ప్రతీ లోక్‌సభ నియోజకవర్గంలో ప్రచార సభలు నిర్వహించారు. కొన్ని నియోజకవర్గాల్లో రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. దీంతో పాలనపై దృష్టిపెట్టలేదు. ఎన్నికల ప్రచార సమయంలోనే మాజీ మంత్రి హరీశ్‌రావుకు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. ఆగస్టు 15 లోగా రైతుల రుణాలు మాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని హరీశ్‌రావు సవాల్ చేశారు. ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు పాలనతోపాటు రుణమాఫీపై దృష్టిపెట్టారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని రేవంత్‌రెడ్డి ఎన్నిల సమయంలో హామీ ఇచ్చారు. మేనిఫెస్టోలో కూడా చేరారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కేసీఆర్ ప్రభుత్వం రూ. లక్ష రుణమాఫీ చేయలేకపోయింది. ఇప్పుడు రూ.2 లక్షలు అదీ ఒకేసారి చేయాలని రేవంత్ నిర్ణయించారు. ఇందుకు గడువు కూడా ఆయనే ప్రకటించారు. మూడు నెలల్లో నిధులు సమీకరించుకోవడం రేవంత్ ముందు ఉన్న అతిపెద్ద సవాల్. అయితే నిధుల విషయంలో రేవంత్ రెడ్డికి ఓ క్లారిటీ ఉందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. -మిగతా3లో


# రాష్ట్రంలోనూ బెట్టింగ్

- ఎక్కడ చూసిన బెట్టింగ్‌ల సీజన్ నడుస్తోంది
- గెలుపు గుర్రాలపై బెట్టింగులు కాస్తున్నారు
- మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ స్థానాలే ఇప్పుడు హాట్ టాపిక్
- ఈ స్థానాల్లో గెలిచే గెలుపు గుర్రలపై రాజకీయ నేతలే కాకుండా.. సామాన్య ప్రజానీకం కూడా లక్షల్లో బెట్టింగ్ కాస్తున్నారు.
- ఒకరు డబ్బులతో పందేలు కాస్తుంటే.. మరికొందరు తమ స్థిరచర ఆస్తులను సైతం పందేల్లో పెడుతున్నారని సమాచారం.



హైదరాబాద్

రాష్టంలో బెట్టింగ్‌ల సీజన్ నడుస్తోంది. అవి ఎఖఒ బెట్టింగ్‌లు అనుకుంటే మీరు పప్పులే కాలేసినట్టే. మెదక్, జహీరాబాద్ స్థానాలపై పందెం రాయుళ్లు జోరుగా బెట్టింగ్ వ్యవహారాన్ని నడిపిస్తున్నారు. ఇప్పుడు కొంత మంది బెట్టింగ్ క్రికెట్ కోసం కాకుండా ఎక్కడ ఏ పార్టీ గెలుస్తుందని తెగ పందేలు కాస్తున్నారు. అవును ఇప్పుడు ఇలాంటి బెట్టింగులే ఎక్కువ నడుస్తున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో మొన్న జరిగిన ఎంపీ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారు అనే చర్చ బాగా జరుగుతుంది. గెలుపు గుర్రాలపై బెట్టింగులు కాస్తున్నారు. మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ స్థానాలు ఎప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. ఈ స్థానాల్లో గెలిచే గెలుపు గుర్రలపై రాజకీయ నేతలే కాకుండా.. సామాన్య ప్రజానీకం కూడా లక్షల్లో బెట్టింగ్ -మిగతా3లో



## ఖాతాలు మూసి.. నగదు లాగేసుకుంటాయి

- ప్రధాని నరేంద్ర మోదీ
- తన ప్రభుత్వ హయాంలో పేదవారి కోసం దాదాపు 50 కోట్లకు పైగా జనధన్ యోజన ఖాతాలను ప్రారంభించా
- ఆ ఖాతాలన్నీ ప్రతిపక్షాలు మూసి వేస్తా
- ప్రధానిగా తాను దేశంలో ప్రతీ గ్రామానికి విద్యుత్ సరఫరా తీసుకు వచ్చా

## తెలుగు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలి

- త్వరలో ఏపీ ముఖ్యమంత్రిని కలుస్తా
- రాజకీయాల గురించి ఇక్కడ మాట్లాడడం సరికాదు
- కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నా రేవంత్ రెడ్డి



తిరుమల/ హైదరాబాద్

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. బుధవారం సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. సంప్రదాయ దుస్తులు ధరించి భార్య, కూతురు, మనవడు, అల్లుడితో కలిసి శ్రీవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, పూజారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. వైకుంఠ ద్వారం గుండా శ్రీవారి -మిగతా3లో

## కాంగ్రెస్ సర్కార్ రైతులకు వెన్నుపోటు పొడిచింది

- దేవుళ్లపై ఒట్లతో ప్రజలకు కాంగ్రెస్ పంగనామం పెట్టింది
- రాష్ట్రంలో 80 శాతం దొడ్డు వడ్లనే పండిస్తారు
- చాలా తక్కువ మంది మాత్రమే సన్న వడ్లు పండిస్తారు
- దొడ్డు వడ్లను కొనుగోలు చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది
- రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- దొడ్డు వడ్లను కొనడానికి రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన నష్టమేంటి?
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి
- డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని మొదట చెప్పి... ఇప్పుడు పంద్రాగస్ట్ అంటున్నారని మండిపాటు
- వడ్లకు రూ.500 బోనస్ అని చెప్పి... ఇప్పుడు సన్న వడ్లకే అంటున్నారు

హైదరాబాద్

హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి సర్కార్ విఫలమయ్యిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. దేవుళ్లపై ఒట్ల పేరుతో ప్రజలకు కాంగ్రెస్ పంగనామం పెట్టిందని విమర్శించారు. క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఏమైందని ప్రశ్నించారు. వరి పంటకు బోనస్ ఇస్తామని చెప్పి.. ఇప్పుడు సన్న వడ్లకే బోనస్ అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ -మిగతా3లో



## రాష్ట్రంలో మూడురోజులు వర్షాలు

- ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ
- తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం
- ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలు



హైదరాబాద్

తెలంగాణలో మరో మూడురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. 23న భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, -మిగతా3లో

# ఖాతాలు మూసి.. నగదు లాగేసుకుంటాయి

**లఖ్‌నవూ :** ప్రతిపక్షాలు అధికారంలోకి వస్తే జనధన్ బ్యాంక్ ఖాతాలు మూసి వేసి అందులోని నగదు లాగేసుకొంటాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. బుధవారం ఉత్తరప్రదేశ్‌లోని శ్రావస్థిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. తన ప్రభుత్వ హయాంలో పేదవారి కోసం దాదాపు 50 కోట్లకు పైగా జనధన్ యోజన ఖాతాలను ప్రారంభించానని తెలిపారు. ఆ ఖాతాలన్నీ ప్రతిపక్షాలు మూసి వేస్తాయని ప్రధాని మోదీ స్పష్టం చేశాయి. ప్రధానిగా తాను దేశంలో ప్రతీ గ్రామానికి విద్యుత్ సరఫరా తీసుకు వచ్చానన్నారు. అదే ప్రతిపక్షం అధికారంలోకి వస్తే మాత్రం ఆ యా గ్రామాలన్నీ విద్యుత్ కోతల ద్వారా చీకటిలోకి నెట్టేస్తాయని విమర్శించారు. ఇక ప్రతీ ఇంటికి తాను కుళాయి ద్వారా నీళ్లు అందించానని గుర్తు చేశారు. అయితే ఇంటికి దూరంగా నీటి కుళాయిలు ఏర్పాటు చేయ గల నైపుణ్యంలో ప్రతిపక్షాలు పేరు సంపాదించాయని చెప్పారు. ఇక 4 కోట్ల మంది పేద ప్రజలకు కోసం నిర్మించిన ఇళ్లు.. ఎస్పీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాళ్ల ఓటు బ్యాంక్‌కు కట్టబెడతారన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఏం చేసినా.. దానికి విరుద్ధంగా చేయడం ఎస్పీ, కాంగ్రెస్ పార్టీల ప్రత్యేకత అని ప్రధాని మోదీ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాదిస్తే.. ప్రస్తుతం జైల్లో ఉన్న తీవ్రవాదులందరని.. ప్రధానమంత్రి తన నివాసంలో బిర్యానీ తినేందుకు ఆహ్వానిస్తారన్నారు. అలాగే ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల ర్యాలీలో పాల్గొంటున్న కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్‌లపై ప్రధాని మోదీ ఈ సందర్భంగా వ్యంగ్య బాణాలు సంధించారు.



వీరిద్దరు పాల్గొంటున్న బహిరంగ సభలకు భారీగా జనం తరలివచ్చిన కొన్ని వీడియోలను తాను చూశానని ప్రధాని మోదీ తెలిపారు. ఈ సభలకు హాజరయ్యేందుకు ఈ రెండు పార్టీలు ప్రజలకు నగదు పంచి పెడుతున్నాయని.. అందుకే వారంతా వస్తున్నారని మోదీ విమర్శించారు. ప్రజలకు నగదు ఇవ్వకుండా ర్యాలీలకు తీసుకు రావాలని ఎస్పీ, కాంగ్రెస్ పార్టీల నేతలకు ప్రధాని మోదీ సూచించారు. అయితే వాళ్ల పరిస్థితి ఇలా ఉంటే.. వారు మీ కోసం ఏం పని చేస్తారంటూ ప్రజలను ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రశ్నించారు.

**ఐదు విడతల్లోనే మూడోసారి మా సర్కర్ ఖాయమైంది**

లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ఐదు విడతలు పూర్తయ్యే సరికి మూడోసారి మోదీ సర్కార్ అధికారంలోకి రావడం ఖాయమైందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని బస్తీలో బుధవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ, కాంగ్రెస్, సమాజ్‌వాదీ యువరాజులు కలిసి యూపీలో 79 సీట్లు గెలుస్తామంటూ వదంతులు సృష్టిస్తూ, పగటి కలలు కంటున్నారని అన్నారు. జూన్ 4వ తేదీన ప్రజలే వారిని మేలుకొలుపుతారని, అప్పుడు ఈవీఎంలను నిందిస్తూ గగ్గోలు మొదలుపెడతారని విమర్శించారు. "తరచు మనలను బెదరించే ఉగ్రవాద దేశమైన పాకిస్థాన్ ఇప్పుడు అతలాకుతలమైంది. ఇప్పుడు ఇండియాను కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ బెదిరించే ప్రయత్నం చేస్తున్నాయి. పాకిస్థాన్‌ను చూసి మనం భయపడాలని వారు చెబుతున్నారు" అని మోదీ ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ సభలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా పాల్గొని ప్రసంగించారు.

## 'ఇండియా' కూటమి పీఎం అభ్యర్థి ఎంపికపై
# జైరామ్ రమేష్ ఆసక్తికర వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి ప్రధాన మంత్రి అభ్యర్థి నరేంద్ర మోదీపై 'ఇండియా' కూటమి తరపున ప్రధాని అభ్యర్థి ఎవరనే ప్రశ్నకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ బుధవారంనాడు ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు. ఇదేమీ వ్యక్తుల మధ్య 'బ్యూటీ కాంటెస్ట్' కాదన్నారు. జూన్ 4వ తేదీన ఎన్నికల తీర్పు వెలువడిన కొద్ది గంటల్లోనే ప్రధానమంత్రి అభ్యర్థిని ఎన్నుకుంటామని చెప్పారు. ఏకాభిప్రాయంతోనే ప్రధానమంత్రిని 'ఇండియా' కూటమి ఎన్నుకుంటుందని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రకటించిన మరుసటి రోజే జైరామ్ రమేష్ తాజా వ్యాఖ్యలు చేశారు.

**ఖర్గే ఏమన్నారు?**

జూన్ 4వ తేదీన ఫలితాలు వెలువడగానే 26 భాగస్వామ్య పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి ఏకాభిప్రాయంతో ప్రధానమంత్రిని ఎన్నుకుంటామని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు.



2004లో యూపీఏ ప్రభుత్వం అనుసరించిన ప్రక్రియనే తాము పాటిస్తామని చెప్పారు.

**రెండు గంటలు చాలు...**

కాగా, 2004లో ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ పేరును ప్రకటించడానికి నాలుగు రోజులు పట్టిందని జైరామ్ రమేష్ తెలిపారు. ఈసారి రెండు రోజులకు మించి పట్టకపోవచ్చని, కొద్ది గంటల్లోనే పేరుపై నిర్ణయం ఉండొచ్చని చెప్పారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అభ్యర్థిగా ఉండొచ్చా అనే ప్రశ్నకు, అతిపెద్ద పార్టీ తరపు అభ్యర్థి ప్రధాని కావడం అనే ఫార్ములాను అనుసరించవచ్చన్నారు.

**ఐదేళ్లు..ఐదుగురు పీఎంలా?**

'ఇండియా' కూటమి ప్రధాని అభ్యర్థిని ప్రకటించకుండా ఎన్నికలకు వెళ్లడంపై నరేంద్ర మోదీ ఇటీవల వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఐదేళ్లలో ఐదుగురు ప్రధానులకు విపక్ష కూటమి ప్లాన్ చేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ఆయన వాదనను మల్లికార్జున్ ఖర్గే తోసిపుచ్చారు. యూపీఏ కూడా గతంలో వివిధ పార్టీల కూటమిగా ఉందని, ఒకే ప్రధానితో ఐదేళ్లు పాలన సాగించిందని గుర్తు చేసారు. యూపీఏ-1, యూపీఏ-2 హయంలో భాగస్వామ్య పార్టీల మద్దతుతో పూర్తి కాలం పాలన సాగించామన్నారు. 10 ఏళ్ల పాటు మన్మోహన్ సింగ్ దేశాన్ని పాలించారని చెప్పారు.

# జాతీయ భద్రతతో రాజీనా?

**కాంతి:** ఓటు బ్యాంకు కోసం జాతీయ భద్రతతో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీపడుతున్నారని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా తప్పుపట్టారు. చొరబాటు దారులను రాష్ట్రంలోకి అనుమతించడం ద్వారా ఆమె పాపానికి పాల్పడుతున్నారని అన్నారు. పశ్చిమబెంగాల్ చొం బాటుదారులకు స్వర్గధామంలా మారడం వల్ల ఆ ప్రభావం రాష్ట్రంపైనే కాకుండా యావద్దేశం పైన పడుతుందని చెప్పారు. ఈస్ట్ మిడ్నాపూర్‌లోని కాంతిలో బుధవారంనాడు జరిగిన ర్యాలీలో అమిత్‌షా మాట్లాడుతూ, రాష్ట్రంలోని 42 లోక్‌సభ సీట్లలో 30 సీట్లు బీజేపీ గెలుచుకుంటే తృణమూల్ కాంగ్రెస్ బీటలు వారుతుందని, రాష్ట్రంలో మమతా బెనర్జీ పాలనను సాగనంపేందుకు ఇది సంకేతమవుతుందని అన్నారు.

**ధార్మిక, సేవా సంస్థలను బెదరిస్తారా?**

రామకృష్ణ మిషన్ మరియు భారత్ సేవాశ్రమ సంఘానికి చెందిన కొందరు సన్యాసులు ఢిల్లీలో బీజేపీ నాయకుల ప్రభావంతో పనిచేస్తున్నారని మమతా బెనర్జీ ఇటీవల చేసిన వ్యాఖ్యలను అమిత్‌షా తోసిపుచ్చారు. సేవకు-నైతికతకు కట్టుబడిన సంస్థలను టీఎంసీ తన ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు బెదిరిస్తోందని అన్నారు. భారత్ సేవాశ్రమ్ సంఘ లేకుంటే బంగ్లాదేశ్‌లో ఒక భాగంగానే పశ్చిమబెంగాల్ మిగిలిపోయేదని, ఆ వాస్తవం మమతా బెనర్జీకి తెలియకపోవచ్చని అన్నారు.



**కౌంటింగ్ తర్వాత కూడా పారామిలటరీ బలగాలు**

పశ్చిమబెంగాల్‌లో రాజకీయ హింస దాదాపు ప్రజాస్వామ్యాన్ని తుడిచిపెట్టేసిందని, పంచాయతీ ఎన్నికల్లో 200 మందిగా పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారని అమిత్‌షా అన్నారు. కాంతి ప్రజలు భయపడాల్సిన పనిలేదని, ఐదు విడతల పోలింగ్‌లో మమత గూండాలు ఏ ఒక్కరినీ టచ్ చేయలేకపోయారని అన్నారు. ఎన్నికల కౌంటింగ్ తర్వాతకూడా పారామిలటరీ కంపెనీలను ఇక్కడే ఉంచాలని ఈసీకి తాము విజ్ఞప్తి చేస్తామని అమిత్‌షా భరోసా ఇచ్చారు. ప్లాన్ చేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ఆయన వాదనను మల్లికార్జున్ ఖర్గే తోసిపుచ్చారు. యూపీఏ కూడా గతంలో వివిధ పార్టీల కూటమిగా ఉందని, ఒకే ప్రధానితో ఐదేళ్లు పాలన సాగించిందని గుర్తు చేసారు. యూపీఏ-1, యూపీఏ-2 హయంలో భాగస్వామ్య పార్టీల మద్దతుతో పూర్తి కాలం పాలన సాగించామన్నారు. 10 ఏళ్ల పాటు మన్మోహన్ సింగ్ దేశాన్ని పాలించారని చెప్పారు.

# గుజరాత్‌లో పోలీసులకు చిక్కిన ఉగ్రవాదులు!

**విచారించనున్న శ్రీలంక పోలీసులు..!**

అహ్మదాబాద్ విమానాశ్రయంలో నలుగురు ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు అరెస్టు అయ్యారు. నలుగురిని విచారించేందుకు శ్రీలంక పోలీసు అధికారులు సీనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ నేతృత్వంలో ఓ బృందాన్ని ఏర్పాటు చేశారు. పక్కా సమాచారం మేరకు గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ నలుగురిని అరెస్టు చేసింది. నిషేధిత ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ ఆదేశాల మేరకు వీరు ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహించేందుకు భారత్‌కు వచ్చినట్లు పోలీస్ వర్గాలు పేర్కొన్నాయి. అరెస్టయిన నలుగురు నిందితులు పాకిస్థాన్‌లో నివసిస్తున్న శ్రీలంక నాయకుడి వద్ద పనిచేస్తున్న ఐఎస్ సభ్యులని తెలిపాయి. ఈ కేసును దర్యాప్తు చేసేందుకు సీనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ దేశ్‌బంధు తెన్నకోన్ ఆధ్వర్యంలో బృందాన్ని నియమించినట్లు పోలీసు అధికార ప్రతినిధి, సీనియర్ సూపరింటెండెంట్ నిహాల్ తాల్దువా తెలిపారు. ఈ దర్యాప్తులో వారు నిఘా సంస్థలతో సమన్వయం చేసుకుంటారన్నారు. ఈ విషయాన్ని, పరిణామాలను తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు చెప్పారు. భారత అధికారులతో సైతం చర్చలు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. ఫిబ్రవరి నుంచి ఈ నలుగురు వ్యక్తులు పాక్‌లో నివసిస్తున్న ఐఎస్ఐఎస్ నాయకుడైన అబు అనే వ్యక్తితో పరిచయం




ఉందని గుజరాత్ డీజీపీ వికాష్ సహాయ్ పేర్కొన్నారు. సోషల్ మీడియా ద్వారా ఆయనతో టచ్‌లో ఉన్నారని.. భారత్‌లో ఉగ్రవాద దాడులకు అబు వారిని ప్రేరేపించాన్నారు. ఆత్మాహుతి బాంబు దాడికి కూడా సిద్ధమయ్యాడని.. అబు శ్రీలంక కరెన్సీలో నాలుగు లక్షలు సైతం ఇచ్చినట్లు చెప్పారు. రెండు మొబైల్ ఫోన్స్‌ని స్వాధీనం చేసుకున్నారు. మొబైల్ ఫోన్‌లో అహ్మదాబాద్ సమీపంలోని నానా చిలోడా ప్రాంతం ఫొటోను గుర్తించారు. ఉగ్రదాడి చేసేందుకు మందుగుండు సామగ్రిని ఇక్కడ దాచినట్లు విచారణలో తేలింది. నలుగురు నిందితులను మహ్మద్ నుస్రత్, మహ్మద్ నుఫ్రాన్, మహ్మద్ ఫారిస్, మహ్మద్ రజ్దీన్‌లుగా గుర్తించారు. వద్ద నుంచి పాక్‌లో తయారు చేసిన మందుగుండు సామగ్రి, మూడు పాకిస్థానీ పిస్టల్స్, 20 లైవ్ కాట్రిడ్జ్‌లు స్వాధీనం చేసుకున్నారు.

## నేతల ఎన్నికల ప్రచారాలపై ఈసీ ఆగ్రహం..




లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా ప్రధాన రాజకీయ పార్టీల నేతలు చేసే ప్రసంగాలపై కేంద్ర ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ ప్రచారాల్లో కుల, మత ప్రస్తావనలు తీసుకురావడంపై మండిపడింది. ఈ మేరకు అధికార బీజేపీ ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీలకు బుధవారం నోటీసులు ఇచ్చింది.

అగ్ర నేతలు, క్యాంపెయినర్లు చేసే ప్రసంగాలు గాడి తప్పుతున్నాయని ఎన్నికల సంఘం పేర్కొంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా తమ స్టార్ క్యాంపెయినర్‌లు ప్రచార శైలిని మార్చుకోవాలని కోరింది. ఈ మేరకు రెండు పార్టీల జాతీయ అధ్యక్షులకు పోల్ బాడీ నోటీసులు జారీ చేసింది. ఎన్నికల ప్రచారాల్లో మతపరమైన (%ఖ్షుర్‌వ, ఎశీఎఎబఅఊఎ%) అంశాలకు దూరంగా ఉండాలని నోటీసుల్లో ఆదేశించింది. సమాజంలో విభజనకు దారితీసే ప్రసంగాలను వెంటనే ఆపాలని బీజేపీకి సూచించింది. అదేవిధంగా రాజ్యాంగం రద్దవుతుందనే తప్పుడు అభిప్రాయం కలిగించే ప్రకటనలకు దూరంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీని ఎన్నికల సంఘం ఆదేశించింది.

## కేంద్ర హెూంశాఖ కార్యాలయానికి బాంబు బెదిరింపు..




**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలోని కేంద్ర హెూంశాఖ కార్యాలయ నార్త్ బ్లాక్‌కు బుధవారం బాంబు బెదిరింపు ఈమెయిల్ వచ్చిందని పోలీసులు తెలిపారు. దీంతో సంబంధిత అన్ని భద్రతా విభాగాలను అప్రమత్తం చేశారు. నార్త్ బ్లాక్ వద్ద పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. కంట్రోల్ రూంకి ఆగంతకుల నుంచి మెయిల్ వచ్చిందని.. దీంతో బాంబ్ స్క్వాడ్ బృందాలు నార్త్ బ్లాక్ వద్దకు చేరుకుని విస్తృతంగా తనిఖీ నిర్వహిస్తున్నాయి. ఇప్పటివరకు అనుమానాస్పదంగా ఏదీ కనిపించలేదని, ఆకతాయిల పనిగా భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నార్త్ బ్లాక్ వీవీఐపీ ఏరియా. ఇందులో హెూం మంత్రిత్వ శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ వంటి అనేక ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. ఏప్రిల్‌లో సైతం ఢిల్లీలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, స్కూళ్లకు బాంబు బెదిరింపు మెయిల్‌లు వచ్చాయి.కొన్ని వారాల క్రితమే ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలోని 100 పాఠశాలలకు బాంబు బెదిరింపు మెయిల్‌లు వచ్చాయి.

బాంబు బెదిరింపులతో రాజధాని ప్రజలు ఉలిక్కిపడ్డారు. తాజాగా మరో బెదిరింపు మెయిల్ రావడం అధికారుల్లో కలవరం సృష్టిస్తోంది. ఢిల్లీలో నిఘాను మరింత పటిష్టం చేయాలని పౌరులు కోరుతున్నారు.

## ఓబీసీ రిజర్వేషన్‌పై బీజేపీ దుష్ప్రచారం




ఆదివాసీల రిజర్వేషన్‌ను మైనారిటీలకు అప్పగిస్తారని ప్రధాని నరేంద్ర మోదీ చెబుతున్నారని, ఇది ఎప్పటికీ జరగదని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ అన్నారు. మైనారిటీలు ఎన్నటికీ గిరిజనుల కోటాను టచ్ లేరని ఆమె స్పష్టం చేశారు. ఓ ప్రముఖ జడ్జి జారీ చేసిన ఉత్తర్వుల గురించి తాను ఈరోజే విన్నానని ఆమె చెప్పారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉత్తర 24 పరగణాల జిల్లాలో బుధవారం జరిగిన బహిరంగ సభను ఉద్దేశించి మమతా బెనర్జీ మాట్లాడారు. బీజేపీ నేతలు రిజర్వేషన్‌పై తప్పుడు ప్రచారం సాగిస్తున్నారని మండిపడ్డారు. కొన్ని ఏజెన్సీల ద్వారా కాషాయ నేతలు ఇలాంటి దుశ్చర్యలకు తెగబడతారని, తాను ఈ అభిప్రాయాన్ని అంగీకరించబోనని దీదీ తెలిపారు. ఈ ఉత్తర్వులు ఇచ్చిన వారు వాటిని తమ వద్దే ఉంచుకోవాలని, బీజేపీ అభిప్రాయాన్ని తాము అంగీకరించమని ఆమె స్పష్టం చేశారు. ఓబీసీ రిజర్వేషన్ కొనసాగుతుందని, ఇది ఎప్పటికీ కొనసాగుతుందని మమతా బెనర్జీ పునరుద్ఘాటించారు.కాగా, పశ్చిమ బెంగాల్‌లో 2010 నుంచి జారీ చేసిన అన్ని ఓబీసీ సర్టిఫికెట్లను రద్దు చేస్తూ కలకత్తా హైకోర్టు బుధవారం ఆదేశించింది.

## హేమంత్ సోరెన్‌కు సుప్రీంకోర్టు మందలింపు, మధ్యంతర బెయిల్ నిరాకరణ

**న్యూఢిల్లీ:** జారా?ండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు సుప్రీంకోర్టు లో చేదు అనుభవం ఎదురైంది. భూకుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టును సవాలు చేస్తూ, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం చేసేందుకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలంటూ ఆయన దాఖలు చేసుకున్న పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. దీనితో పాటు ట్రయల్ కోర్ట్ లో బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేసిన వాస్తవాన్ని దాచినందుకు హేమంత్ సోరెన్‌ను జస్టిస్ దీపంకర్ దత్తా, సతీష్ చంద్ర శర్మతో కూడిన వెకేషన్ బెంచ్ మందలించింది. అతని ప్రవర్తన మచ్చలేనిదేమీ కాదని పేర్కొంది. "మీ ప్రవర్తన చాలా చెబుతోంది. మీ క్లయింట్ నిజాయితీతో వస్తారని మేము ఆశించాం. కానీ మీరు వాస్తవాలను దాచిపెట్టారు" అంటూ హేమంత్ సోరెన్ తరఫు న్యాయవాది కపిల్ సిబల్‌కు కోర్టు తెలిపింది. కోర్టు హెచ్చరికతో ఆ పిటిషన్‌ను కపిల్ సిబల్ ఉపసంహరించుకున్నారు. జనవరి 31న హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్టు చేయగా, ఆయన అరెస్టును జారా?ండ్ హైకోర్టు సమర్థించింది. రెగ్యులర్ బెయిల్ దరఖాస్తును మే 13న ట్రయిల్ కోర్టు కొట్టివేసింది.

# రాష్ట్రంలోనూ బెట్టింగ్

-మొదటి పేజి తరువాయి

కాస్తున్నారు. రాష్ట రాజకీయాలలో ఉమ్మడి మెదక్ జిల్లా రాజకీయాలు రసవత్తరంగా ఉంటాయి. ఏ రాజకీయ విశ్లేషకుడు కూడా ఈ స్థానాలపై ఖచ్చితమైన వివరణ ఇవ్వలేని స్థితిలో ఉన్నారు. ఇక్కడి ప్రజలు కూడా ఎప్పుడు ఎలాంటి తీర్పు ఇస్తారో ఎవ్వరికి అంతుచిక్కని పరిస్థితి నెలకొంది. అందుకే రాష్టంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా అందరి చూపు ఉమ్మడి మెదక్ జిల్లా వైపే వుంటుంది. ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించి మెదక్ పార్లమెంట్ స్థానం1952 లో ఏర్పాడింది. జహీరాబాద్ పార్లమెంట్ స్థానం 2002లో డీలిమిటేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా సిఫార్సుల ఆధారంగా ఏర్పాటై 2008లో ఉనికిలోకి వచ్చింది.1980లో మెదక్ పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున శ్రీమతి ఇందిరాగాంధీ పోటీ చేసి గెలుపొందగా.. 2009లో జహీరాబాద్ పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన సురేష్ షెట్కార్ గెలుపొందారు. అప్పటి నుంచి ఈ రెండు స్థానాలు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా మారాయి.కానీ గత పది సంవత్సరాలుగా ఆ కంచుకోటను బీఆర్ఎస్ పార్టీ ఆక్రమించుకుంది. అయితే రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో సీన్ మారింది. ఈ రెండు స్థానాల్లో గెలుపొందలని కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో కృషి చేసింది. బీజేపీ కూడా అంతే స్థాయిలో వర్క్ అవుట్ చేసింది. గతంలో పది సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీలో ఉన్న నాయకులు అందరు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో.. మిగిలిన పార్టీలు కూడా ఈ స్థానాలను సీరియస్?గా తీసుకున్నారు. ఈ స్థానాలు రాష్టంలోనే ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ప్రస్తుతం మెదక్ పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ నుండి



నీలంమధు, బీజేపీ నుండి రఘునందన్ రావు, బీఆర్ఎస్ నుండి వెంకట్ రామ్ రెడ్డి పోటీ చేయగా.. ఇక జహీరాబాద్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ నుండి సురేష్ శేట్కర్, బీజేపీలో బీబీ పాటిల్, బీఆర్ఎస్ నుండి గాలి అనిల్ కుమార్ పోటీ చేశారు. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అన్ని పార్టీలు తమ అభ్యర్థులను గెలిపించడానికి బాగా కష్ట పడ్డాయి. ఆయ పార్టీలకు సంబంధించిన ఇతర రాష్టాల నేతలను సైతం తీసుకువచ్చి ప్రచారం చేయించడం ద్వారా ఇక్కడి ఓటర్లను ప్రసన్నం చేసుకున్నారు. మే 13న ఎన్నికలు కూడా ప్రశాంతంగా జరిగాయి. ఇదంతా ఒక వైపు అయితే, మరో వైపు తామే గెలుస్తాము అన్న విశ్వాసం రాజకీయ నాయకుల నుండి కార్యకర్తల వరకు, సామాన్య జనం కూడా ఈ రెండు స్థానాలపై లక్షల్లో పందేలు కాస్తున్నారు. ఒకరు డబ్బులతో పందేలు కాస్తుంటే.. మరికొందరు తమ స్థిరచర ఆస్తులను సైతం పందేల్లో పెడుతున్నారని సమాచారం. ఈ ఉత్కంఠకు తెర పడాలంటే ఇంకో 10రోజులు వేచి చూడాల్సిందే.

# తెలుగు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలి

-మొదటి పేజి తరువాయి

ఆలయంలోకి ప్రవేశించి కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు రేవంత్ రెడ్డి. అంతకంటే ముందు ఉదయం తన మనవడి పుట్టెంటుకలను స్వామి వారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు రేవంత్.

**మంచి సంబంధాలు ఉండాలి..**

శ్రీవారి దర్శనం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్టంలో ఏర్పడబోయే ప్రభుత్వంతో మంచి సత్సంబంధాలు కలగి ఉండాలని ఆకాంక్షించారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించానని రేవంత్ చెప్పారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం తమ వంతు సేవలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం సైతం సహకరిస్తుందని ప్రకటించారు. కాగా, తెలంగాణలో కాంగ్రెస్ పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారని అన్నారు. సకాలంలో వర్షాలు కురవడంతో నీటి సమస్యలు తీరాయన్నారు. స్వామివారి ఆశీస్సులతో తెలంగాణతో పాటు.. ఆంధ్రప్రదేశ్ రాష్టం కూడా అభివృద్ధి చెందాలని కోరుకున్నానని సీఎం రేవంత్ చెప్పారు.

**హైదరాబాద్ తిరుగుపయనం..**

తిరుమల వెంకన్నను దర్శించుకున్న అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తిరుగుపయనం అయ్యారు. తిరుమల నుంచి రేణిగుంట విమానాశ్రయానికి బయలుదేరారు. రేణిగుంట నుంచి ప్రత్యేక





విమానంలో హైదరాబాద్‌కు బయలుదేరుతారు రేవంత్, ఆయన కుటుంబ సభ్యులు. తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ధర్మారెడ్డి వారికి స్వాగతం పలికారు. రాత్రి అక్కడే బస చేశారు.దర్శనం తర్వాత మీడియాతో మాట్లాడారు సీఎం రేవంత్‌రెడ్డి. స్వామి దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. రెండు రాష్ట్రాలు అభివృద్ధి వైపు నడవాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఏపీలో ఏర్పడ బోయే ప్రభుత్వంతో ఇరు రాష్ట్రాల సమస్యలు పరిష్కరించుకుంటామన్నారు. తెలంగాణ ప్రభుత్వం తరపున తిరుమలలో ఒక సత్రం, కల్యాణ మండపం నిర్మాణానికి ప్లాన్ చేస్తున్నట్లు మనసులోని మాట బయటపెట్టారు. తెలంగాణ భక్తులకే కాకుండా దేశవ్యాప్తంగా వచ్చే భక్తులందరికీ సౌకర్యాలు కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యం తీసుకోవాలని భావిస్తోందన్నారు. త్వరలో ఏపీ ముఖ్యమంత్రిని కలుస్తానని అన్నారు. రాజకీయాల గురించి ఇక్కడ మాట్లాడడం సరికాదన్నారు సీఎం రేవంత్‌రెడ్డి.

## టీఎస్ఆర్టీసీ పేరు టీజీఎస్ ఆర్టీసీగా మారింది..!

తెలంగాణ ఆర్టీసీ పేరులో మార్పు చేసింది. కాంగ్రెప్ ప్రభుత్వం ఆదేశాల మేరకు మార్పు చేస్తూ నిర్ణయం తీసుకున్నది. ఇప్పటి వరకు టీఎస్ ఆర్టీసీగా కొనసాగగా.. ప్రస్తుతం టీజీఎస్ఆర్టీసీగా మార్చింది. ఇటీవల ప్రభుత్వం టీఎస్ స్థానంలో టీజీగా మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇక నుంచి నివేదికలు, ప్రభుత్వ ఉత్తర్వులు, లెటర్ హెడ్‌లపై టీఎస్‌కి బదులు టీజీగా పేర్కొనాలని ఆదేశించింది. ఈ మేరకు కేంద్రం అనుమతి ఇస్తూ గెజిట్ జారీ చేసిందని పేర్కొంది. గతంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల బోర్డులు, ప్రభుత్వ పరంగా టీఎస్‌గా రాసే విషయం తెలిసిందే. గతేడాది డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్ స్థానంలో టీజీని మార్పు చేస్తూ కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. కేంద్రం అనుమతులు జారీ చేసిన విషయం తెలిసిందే. మొదటగా మార్చిలో వాహనాల రిజిస్ట్రేషన్లకు సంబంధించి టీఎస్ తొలగించి టీజీగా మార్చింది. ఇటీవల ప్రభుత్వ కార్యాలయాల్లోనూ మార్పులు చేయగా.. తాజాగా ఆర్టీసీ సైతం టీజీఎస్ ఆర్టీసీగా మార్పులు చేసింది. సంస్థ ఎండీ సజ్జనార్ సైతం సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు టీఎస్ఆర్టీసీ పేరును టీజీఎస్ఆర్టీసీగా మార్చడం జరిగిందని.. ఈ మేరకు అధికారిక ఎక్స్ ఖాతాలు tgsrtcmdoffice, @tgsrtchq గా మార్చినట్లు పేర్కొన్నారు. విలువైన సలహాలు, సూచనలతో పాటు ఫిర్యాదులను మార్చిన ఈ ఖాతాల ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

## అప్పుడేమో అన్ని వడ్లు.. ఇప్పుడేమో కొన్ని వడ్లు..

# కాంగ్రెస్ మోసాలపై కేటీఆర్ ఫైర్

**నర్సంపేట :** రైతులను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. రైతుభరోసా, రుణమాఫీ లాంటి హామీలను తుంగలో తొక్కి.. తాజాగా బోనస్‌పై మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సంపేటలో ఏర్పాటు చేసిన వరంగల్ – నల్లగొండ లి ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచార సభలో కేటీఆర్ పాల్గొని పార్టీ అభ్యర్థి రాకేశ్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. ఈ ప్రభుత్వం అలవిగానీ హామీలిచ్చి వంద రోజుల్లో అమలు చేస్తామన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఐదు అమలు చేశానని చెబుతున్నాడు. ఒక్క గ్యారెంటీ కూడా పూర్తిగా అమలు కాలేదు. ఫ్రీ బస్సులో ఆడోళ్లు కొట్టుకుంటున్నరు.. సీట్లు దొరకట్లేదని పురుషులు బాధపడుతున్నారు. ఫ్రీ బస్సు కూడా ఫెయిలైంది. ఇక క్వింటాల్‌కు 500 బోనస్ ఇస్తా అన్నాడు. నిన్న చావు కబురు చల్లగా చెప్పిండు. సన్న వడ్లకే బోనస్ ఇస్తడంట. అప్పుడేమో అన్ని వడ్లు. ఇప్పుడేమో కొన్ని వడ్లు అంటున్నారు. ఇదే మాట ఎలక్షన్ల ముందు చెప్పి ఉండాలి కదా..? 95 శాతం దొడ్డు బియ్యం పండిస్తున్నారు. సన్న వడ్లు పండించే 5 శాతం మందికి కూడా బోనస్ తీసుకోరు. ఎందుకంటే సన్న వడ్లకు ప్రయివేటు మార్కెట్‌లో క్వింటాల్‌కు రూ. 2,500 నుంచి రూ. 3 వేల వరకు ధర ఉంది. కాబట్టి గవర్నమెంట్ ఇచ్చే బోనస్ వైపు ఎవరూ చూడరు. మోసం చేయడమే కాంగ్రెస్ పని అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నేతలు అరచేతిలో వైకుంఠం చూపించారు. కేసీఆర్ ఉన్నప్పుడు కరెంట్ బాగుండే. ఇవాళ కరెంట్ కోతలు ఉన్నాయి. విత్తనాలు దొరకడం లేదు.. ఎరువులు లేవు. నాట్లు వేసేటప్పుడు పడాల్సిన రైతుబంధు ఓట్లు వేసేటప్పుడు పడుతున్నది. డిసెంబర్‌లో పడాల్సిన రైతు బంధు మేలో పడుతుంది.. ఇది కాంగ్రెస్ తీసుకొచ్చిన మహా మార్పు అని కేటీఆర్ విమర్శించారు. ఉత్తర తెలంగాణకు పెద్ద దిక్కుగా ఉన్న ఎంజీఎం ఆస్పత్రిలో ఐదు గంటల పాటు సాయంత్రం 4.30 నుంచి 9.30 దాకా కరెంట్ లేదు. ఐదు గంటలు



కరెంట్ పోతే ఒక్క జనరేటర్ కూడా పని చేయలేదు. మరి నవజాత శిశువుల పరిస్థితి, ఐసీయూలో ఉన్న పేషెంట్ల పరిస్థితి ఏంటి..? ఇదేనా మార్పు అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ నిలదీశారు.

**మ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే టెట్ ఫీజు రూ. 20 వేలు : కేటీఆర్**

ఖమ్మం – వరంగల్ – నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే టెట్ పరీక్ష ఫీజు రూ. 20 వేలు చేస్తరు అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ ఓటుతో ప్రభుత్వాన్ని ప్రశ్నించే ఒక గళాన్ని మండలికి పంపించాలి అని కేటీఆర్ కోరారు. నర్సంపేటలో ఏర్పాటు చేసిన వరంగల్ – నల్లగొండ – ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచార సభలో కేటీఆర్ పాల్గొని పార్టీ అభ్యర్థి రాకేశ్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తా అన్నాడు. 50 వేలతో మెగా డీఎస్సీ అన్నాడు. ఈ రెండు అమలు కాలేదు. కానీ 30 వేల ఉద్యోగాలు ఇచ్చాను అంటున్నారు. అవి కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలు. లీగల్ సమస్యల వల్ల ఆగిపోయాయి. కేవలం కాగితాలు ఇచ్చి తాను ఇచ్చానని ఊదరగొడుతున్నారు. విచక్షణ కలిగిన విద్యావంతులు ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి. సమాజానికి దిక్సూచిగా ఉంటూ, దిశానిర్దేశం చేసేది మీరే.. మీరు కూడా మళ్లీ మోసపోతారా..?

## రుణమాఫీపై తర్జనభర్జన

-మొదటి పేజి తరువాయి

ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జీతభత్యాలు తప్ప ఖజానా నుంచి ఎలాంటి చెల్లింపులు చేయడం లేదు. జూలై వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉండనుంది. దీంతో అప్పటి వరకు అదనపు ఖర్చులు ఏమీ లేనందున ప్రభుత్వ ఖజానాలో రూ. 30 వేల కోట్ల మిగులు ఉంటుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ సొమ్ములతో రుణమాఫీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.ఆగస్టు 15న రుణమాఫీ ప్రారంభించేలా రేవంత్ ప్లాన్ చేసుకున్నట్లు తెలుస్తోంది. మొదట రూ.25 వేల నుంచి క్రమంగా రూ.2 లక్షల వరకు రుణాలు మాఫీ చేసేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు సమాచారం. రూ.2 లక్షల రుణం తీసుకున్నవారు తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున చివరికి వారి రుణాలు మాఫీ చేసే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

## కాంగ్రెస్ సర్కార్ రైతులకు వెన్నుపోటు పొడిచింది



-మొదటి పేజి తరువాయి

రైతులకు వెన్నుపోటు పొడిచిందని మండిపడ్డారు. రుణమాఫీ విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని అన్నారు. డిసెంబర్ 9వ తేదీనే రుణమాఫీ చేస్తానని చెప్పిన కాంగ్రెస్.. ఇప్పుడేమో ఆగస్టు 15లోగా చేస్తామని అంటున్నారని సీరియస్ అయ్యారు. డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని చెప్పి... ఆ తర్వాత పంద్రాగస్ట్ అంటున్నారని మండిపడ్డారు. వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పారని... కానీ సన్నరకం వడ్లకే అని ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్టంలో 80 శాతం దొడ్డు వడ్లనే పండిస్తారన్నారు. చాలా తక్కువమంది రైతులే సన్నరకం పండిస్తారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ పేరుతో రైతులను మోసం చేసిందని ఆరోపించారు. రైతులకు, ప్రభుత్వానికి కేంద్రం అన్ని రకాలుగా అండగా ఉంటోందన్నారు. రబీ సీజన్‌లో పెద్ద మొత్తంలో ధాన్యం సేకరించడానికి కేంద్రం ఒప్పందం కుదుర్చుకుందన్నారు.

గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయన్నారు. ధాన్యం తడిసినా... కొనుగోలు కేంద్రాలకు తరలించి వారాలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. మార్కెట్ యార్డుల వద్ద అన్నదాతలు పడికాపులు కాస్తున్నారన్నారు. మంగళవారం 75 వేల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని... పరిస్థితి ఇలాగే ఉంటే కొనేందుకు మరో 2 నెలలు పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్టంలో 80 శాతం దొడ్డు వడ్లనే పండిస్తారని.. చాలా తక్కువ మంది మాత్రమే సన్న వడ్లు పండిస్తారని కిషన్ రెడ్డి తెలిపారు. దొడ్డు వడ్లను కొనుగోలు చేసేందుకు కేంద్రం సిద్దంగా ఉందని క్లారిటీ ఇచ్చారు. దొడ్డు వడ్లను కొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. వర్షాలకు ధాన్యం తడిచి మొలకెత్తుతున్నా రాష్ట ప్రభుత్వం పట్టించుకోవట్లేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించి వారాలు గడుస్తున్నా పట్టించుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న 75వేల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని.. ఇలాగే కొనసాగితే మొత్తం ధాన్యం కొనేందుకు రెండు నెలల సమయం పడుతుందని మండిపడ్డారు. వర్షాలు పడి ధాన్యం మొలకలు వస్తుంటే.. బాధ్యులు ఎవరని ప్రశ్నించారు.

## రాష్టంలో మూడురోజులు వర్షాలు..



-మొదటి పేజి తరువాయి


హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. 24న జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. 25న భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాల్లో వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది.

## ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బును గ్యారెంటీలు, ఉచితాల పేరుతో వృథా చేస్తున్నారు: లక్ష్మణ్

**హామీలను అమలు చేయకుండా రేవంత్ రెడ్డి వాయిదాలతో కాలం వెళ్లదీస్తున్నారని విమర్శ**

**కాళేశ్వరంలో జరిగిన అవినీతి, విద్యుత్ కుంభకోణంపై చర్యలు తీసుకోలేదని ఆగ్రహం**

**అసాధ్యమైన పనులు సుసాధ్యం చేసిన నాయకుడు మోదీ అన్న లక్ష్మణ్**



ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులను గ్యారెంటీలు, ఉచితాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం వృథా చేస్తోందని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ అన్నారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నేపథ్యంలో భువనగిరిలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రేవంత్ రెడ్డి వాయిదాలతో కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరంలో జరిగిన అవినీతి, విద్యుత్ కుంభకోణంపై ముఖ్యమంత్రి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అసాధ్యమైన పనులు సుసాధ్యం చేసిన నాయకుడు మన మోదీ అన్నారు. లాల్ చౌక్‌లో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ స్వేచ్ఛగా తిరిగేలా మోదీ చేశారన్నారు. బీఆర్ఎస్ మీద వ్యతిరేకతతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు.

# గుండాయిజాన్ని కూకటి వేళ్ళతో తొలగించాలి

## అక్రమ మైనింగ్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతి

**వాస్తవ నేస్తం,బెల్లంపల్లి:** మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని ఐబీ తాండూర్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాదారం పోలీస్ స్టేషన్'లో ఫిర్యాదు చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రౌడీయిజాన్ని కూకటి వేల్లతో తొలగిస్తామని సీఎం రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో అన్నారని, గత ప్రభుత్వం మాదిరి తమ కాంగ్రెస్ ప్రభుత్వం విలేకరులకు స్వేచ్ఛనిచ్చామని పలు ఇంటర్వ్యూలలో తెలిపారని, కాని క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని మరల ఒకసారి అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. కొమురం భీమ్ జిల్లా కాగజ్ నగర్ మండలానికి చెందిన ఆదాబ్ హైదరాబాద్ విలేఖరి అంగల తిరుపతిపై దాడి చేసిన అక్రమ మైనింగ్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై మాదారం ఏఎస్సై పెద్దన్నకు విలేకరులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సాలిగామ మల్లేష్, సంయుక్త కార్యదర్శి శనిగారపు వినోద్, సభ్యులు శ్రీకాంత్, పార్వతి అజయ్, తదితరులు పాల్గొన్నారు.




# గాంధీ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను అరెస్ట్ చేయాలి





**వాస్తవ నేస్తం,భీంపూర్:** మండలంలోని నిపాని గ్రామంలో శనివారం రాత్రి గుర్తుతెలియని దుండగులు బస్టాండ్ సమీపంలోని గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయగా వారిని గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని జిల్లా ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో భీంపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొత్తూర్ వార్ రాజేశ్వర్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్యం కోసం త్యాగాలు చేసిన మహాత్ముల విగ్రహాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలనే ఉద్యేశంతో ఏర్పాటు చేసిన విగ్రహాలను ధ్వంసం చేయడం సరికాదన్నారు. వెంటనే దుండగులను గుర్తించి అరెస్ట్ చేయకపోతే ఆర్యవైశ్య సంఘం తరపున రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జి.ఆ.వై.సం. ప్రదాన కార్యదర్శి రాజు కౌటిక్ వార్, పట్టణ అధ్యక్షులు కొత్తవర్ రాజేశ్వర్ లతో పాటు హరీష్ కుమార్, సంతోష్ గుండవర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 'రూమ్ టు రీడ్‌కు అనూహ్య స్పందన

**కరీంనగర్ :** విద్యాబోధనే కాదు, కావాల్సిన కథలు, విని గత చరిత్రను తెలుసుకునే అవకాశం ఉంది. అందుకు రోజులో కొంత సమయాన్ని నైపుణ్య పెంపు, లేదా వికాస వృద్ధికి కేటాయిస్తే భవిష్యత్తులో ఉపయోగపడుతుంది. ఈ రోజుల్లో ఇంటింటా కంప్యూటర్, ట్యాబ్, స్మార్ట్ ఫోన్ ఏదో ఒకటి ఉంటున్న నేపథ్యంలో పఠనా నైపుణ్యాలు పెంచే వెబ్ సెట్లు రూపుదిద్దుకున్నాయి.ఆన్లైన్ గేములకు అత్తుకుపోవడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. తల్లిదండ్రులు తమ పిల్లలను కథలు చదివేలా ప్రోత్సహించాలి. పాఠ్య పుస్తకాలలోని పాఠాలను కూడా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసుకొని చదువుకోవచ్చు.పఠానాసక్తి పెంచాలనే రూమ్ టు రీడ్ సంస్థ లిటరసీ క్లౌడ్ వెబ్సైట్ రూపొందించింది. ఇందులో ఎనిమిది భాషల్లో ఉన్న కథలను పొందుపర్చింది. ఈ కథలను చదవడంతో ప్రాథమిక దశలో విద్యార్థుల్లో మౌఖిక భాషా వికాసం, అభ్యసనాసామర్థ్యం వృద్ధిచెందుతుంది.'రూమ్ టు రీడ్' సంస్థ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్యా శాఖ సమన్వయంతో వేసవి సెలవుల్లో నచ్చిన కథలు చదివేందుకు లిటరసీ క్లౌడ్ వెబ్ సైట్ ను అభివృద్ధి చేశారు. మౌఖిక భాషాభివృద్ధి, అభ్యసన సామర్థ్యాల పెంపు, విషయ అవగాహన శక్తి పెంపొందించుకోవడానికి ఇది దోహదపడుతుంది. పిల్లల స్థాయిని బట్టి ఆకర్షణీయ బొమ్మలతో హింది, ఆంగ్లంతోపాటు ఎనిమిది భాషల్లో 1200 పైచిలుకు పుస్తకాలను వెబ్సైట్‌లో ఉంచారు. ఆంగ్లంలో 406, తెలుగులో 117, మరాఠీ, హిందీ, గుజరాతీ, కన్నడ భాషల్లోనూ కథలను ఉంచారు.గూగుల్ సెర్చ్ వెబ్ సైట్ ను ఓపెన్ చేయాలి. ఇందులో కోరిన భాషలో కథల పుస్తకాలను ఎంచుకొని చదువుకోవచ్చు. అనంతరం సంబంధిత కథను ఇతరులకు చెప్పడం, బొమ్మలు గీయడం, వ్యాక్యాల్లో రాయడం ద్వారా విద్యార్థి భాషా నైపుణ్యాన్ని పెంచుకోవచ్చు.జిల్లాలో అన్ని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పిల్లల వాట్సాప్ గ్రూపులో ఈ వెబ్సైట్పై అవగాహన కల్పించి ఉపయోగించుకునేలా చూడాలి. తల్లిదండ్రులు కూడా ఈ కథలను వినడానికి మొబైల్ ఫోన్లను పిల్లలకు ఇచ్చి పర్యవేక్షించాలి. ప్రత్యేకంగా రూపొందించిన క్యూఆర్ కోడ్ ను



స్కాన్ చేసి కూడా కథలు వినవచ్చు.కరోనా సమయంలో పాఠశాలలు మూతపడి పిల్లలు చదువుకు దూరమవుతున్న నేపథ్యంలో కరీంనగర్ జిల్లా విద్యావంతులు వినూత్న ఆలోచన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతోపాటు శతక పద్యాలను ఆడియో రికార్డింగ్ చేసి కృత్య పత్రాలు తయారు చేశారు.విద్యా శాఖ, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి(ఎస్ఈఆర్టీ) ఆధ్వర్యంలో పుస్తకాల లోని పాఠాలను రికార్డింగ్ చేసి విద్యార్థులకు అందుబాటులో వెబ్సైట్లో పెట్టారు. కేబీ. శర్మతోపాటు గాజుల రవీందర్, నంది శ్రీనివాస్తోపాటు కొందరు తెలుగు పండితులు, ఉపాధ్యాయులతో పాఠ్యాంశాలను ఆడియో రికార్డింగ్ చేశారు. పాఠ్య పుస్తకంపై ఉండే క్యూఆర్ కోడ్ సహాయంతో పాఠాలను వినవచ్చు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో దాదాపు నాలుగు లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. కరీంనగర్ జిల్లాలో 1,19,680, జగిత్యాల జిల్లాలో 1,31,948, పెద్దపల్లి జిల్లాలో 84,069, రాజన్నసిరిసిల్ల జిల్లాలో 65,466 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వేసవిలో బాలల అభ్యసనాసామర్థ్యం పెంచేందుకు, ఆసక్తి ఉన్న కథలను చదివించడం.. వినేలా చూడాలని ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.విద్యార్థులు ఏ రోజుకారోజు కొత్త కథను వినేందుకు రూమ్ టు రీడ్ సంస్థ టోల్ ఫ్రీ నంబర్ ను ప్రకటించింది. 040-4520-9722 నంబర్ కు డయల్ చేయడం ద్వారా విద్యార్థులకు అభిరుచి కల్గించే తెలుగు కథలు వినవచ్చు. లిటరసీ క్లౌడ్ వెబ్సైట్, క్యూఆర్ కోడ్ ను ఉపయోగించుకొని శ్రవణ, పఠనా నైపుణ్యాలను పెంచుకోవచ్చు

# జడ్చర్ల చైర్మన్‌కు పదవీ గండం

**మహబూబ్‌నగర్ :** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మికి పదవీ గండం నెలకొంది. సొంత పార్టీ కౌన్సిలర్లే ఆమెపై అవిశ్వాసానికి సిద్ధం అయ్యారు. అయితే చైర్మన్?తో పాటే వైస్ చైర్మన్?పై కూడా అవిశ్వాసం తీర్మానం పెట్టాలని భావించినా అనివార్య కారణాల దృష్ట్యా ఉపసంహరించుకున్నారు. చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఇద్దరు మహిళలే ఉండడంతో ప్రోటోకాల్?కే పరిమితం అవుతున్నారని అసంతృప్త కౌన్సిలర్ల చెబుతున్నారు. పాలనాపరమైన నిర్ణయాల్లో ఆలస్యం, ప్రజా సమస్యల పరిష్కారం జరగడం లేదని ఆరోపిస్తున్నారు. దీంతో మెజార్టీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డితో సంప్రదింపులు జరుపుతున్నారు. త్వరలోనే అవిశ్వాసానికి సంబంధించిన ఒక అడుగు ముందుకు పడే అవకాశం ఉంది. జడ్చర్ల మున్సిపాలిటీ లో మొత్తం 27 మంది కౌనిలర్లు ఉన్నారు. మొదట్లో బీఆర్ఎస్?కు 23మంది కౌన్సిలర్లు ఉండగా రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారిన నేపథ్యంలో ముగ్గురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అయితే ఇప్పటికీ మెజారిటీ కౌన్సిలర్ల మద్దతు బీఆర్ఎస్ పార్టీకేఉంది. ఇటీవలే సమావేశమైన 19మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానానికే మొగ్గు చూపారు. త్వరలోనే జిల్లా కలెక్టర్?ను కలిసి అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చే యోచనలో ఉన్నారు.మాజీ మంత్రి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అనుమతి కోసం అసంతృప్త కౌన్సిలర్లు వేచి చూస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందే ఈ అంశం తెరపైకి వచ్చినప్పటికి నాడు లక్ష్మారెడ్డి ఒప్పుకోలేదని తెలిసింది. అయితే పరిస్థితుల్లో మార్పు కనిపించకపోవడంతో మరోమారు అవిశ్వాస తీర్మానాన్ని తెరపైకి తెచ్చారు కౌన్సిలర్లు. ప్రస్తుతం లక్ష్మారెడ్డి అందుబాటులో లేకపోవడంతో ఆయన కోసమే తీర్మానాన్ని పెండింగ్?లో పెట్టారని పార్టీ వర్గాల సమాచారం. త్వరలోనే ఈ అంశంపై స్పష్టత తీసుకొని చైర్మన్?ని మారుస్తామని అసంతృప్త కౌన్సిలర్లు చెబుతున్నారు.

# పట్టపగలే వెలుగుతున్న వీధి లైట్లు

**వాస్తవ నేస్తం,బెల్లంపల్లి:** అధికారుల నిర్లక్ష్యమా.. లేక పంచాయతీ పాలకవర్గం పట్టించుకోక పోవడమా ..తాండూర్ మండలంలో గ్రంథాలయం నుండి బస్టాండ్ కు వెళ్లే దారి వరకు నిరంతరం వీధిలైట్లు వెలుగుతూనే ఉన్నాయి. పగటివేళలో సైతం వెలుగు తుండటం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది గ్రామపంచాయతీకి అదనపు భారమని తెలిసినప్పటికీ గ్రామపంచాయతీ ఈవో కు తెలియపరచిన పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. విద్యుత్ వృథా అరికట్టాల్సిన అధికారులు కూడా చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా వీధిలైట్లకు ఆన్, ఆఫ్ స్విచ్‌లు ఏర్పాటు చేసి పగలు వెలగ కుండా చూడాలని కోరుతున్నారు.



## సీఐ రాంబాబును అభినందించిన జిల్లా ఎస్పీ



**వాస్తవ నేస్తం,బెల్లంపల్లి:** కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ రూరల్ సీఐ అల్లం రాంబాబుని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ ప్రశాంశా పత్రంతో సత్కరించారు. బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన నేర సమీక్ష సమావేశంలో ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎలక్షన్స్ లలో కాగజ్ నగర్ రూరల్ సర్కిల్ పరిధిలోని కాగజనగర్ రూరల్, ఈసగా%శీ%, దహెగాం, పెంచికల్ పేట్ పోలీస్ స్టేషన్ లలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిపించినందుకు గాను ప్రశంసాపత్రం అందుకున్నారు. గతంలో ఎస్పీ కమలేశ్వర్ సింగన్ వార్ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ సీఐ గా మంచి గుర్తింపు అనుభవం ఉండడం విశేషం. అభినందించిన వారిలో డీఎస్పీ లు, కరుణాకర్, పంతాటి సదయ్యలు ఉన్నారు.

# కళ్ళల్లో కన్నీళ్లు... కష్టాల్లో అన్నదాతలు

## సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** వడ్లు కొనుగులులో ప్రభుత్వం ఫెయిల్ అయిందని, రైతు సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అవ్వడంతో కష్టాల్లో అన్నదాతలు ఉన్నారని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. అన్నదాత ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు తిప్పలు తప్పడం లేదన్నారు. చీడపీడలు, ప్రకృతి వైపరీత్యాల నుంచి పంటను కాపాడుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే అక్కడ కూడా రైతులకు నీ రాశి ఎదురైతుంది అన్నారు. ఒక్కో క్వింటాలు ధాన్యానికి మూడు నుంచి ఆరు కిలోల వరకు తరుగు పేరిట కోతలు చేస్తున్నారని ఆరోపించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద లారీలు లేక వారాల పాటు రైతులు పడిగాపులు కాస్తున్న అని అన్నారు. లారీల కొరతను నివారించి వరి ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేయాలి, ధాన్యాన్ని మిల్లులకు తొందరగా పంపించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



## పక్షి ప్రేమికుడు జక్కుల వెంకటేష్ రాష్ట్ర స్థాయి అవార్డు



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవము సందర్భంగా హన్మకొండ పబ్లిక్ గార్డెన్'లో నిర్వహించిన కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా బోథ్ పట్టణానికి చెందిన పక్షి ప్రేమికుడు జక్కుల వెంకటేష్ కు అవార్డు, ప్రశంస పత్రం ను పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక అధ్యక్షులు పురుషోత్తం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థులకి పర్యావరణం, ప్రకృతి గురించి అవగాహన కల్పిస్తూ పక్షులకు బర్డ్ ఫీడర్ లు అందిస్తూ వెంకటేష్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు.

## స్థలవివాదం.. 2రోజుల ఆలయం మేసివేత

**వరంగల్ :** స్థల వివాదం ఏకంగా వనదేవతలు సమ్మక్క, సారలమ్మ ఆలయం మూసివేతకు కారణం అవుతోంది. తెలంగాణ ప్రభుత్వం, పూజారుల మధ్య తలెత్తిన వివాదం తెలంగాణ కుంభమేళా అయిన సమ్మక్క సారలమ్మ ఆలయం మూసివేతకు కారణమైంది. వరంగల్ పాత సెంట్రల్ జైలు ఎదుట ఉన్న వెయ్యి గజాల స్థలాన్ని గతంలో ప్రభుత్వం తమకు కేటాయించిందని.. ఇప్పుడు ఆ స్థలాన్ని భద్రకాళీ ఆలయానికి కేటాయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మేడారం పూజారులు ఆరోపించారు. ఆ స్థలాన్ని తమకు అప్పగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.